తేది: 03.08.2018

రైతు సోదరులకు, గత సంవత్సరం జరిగిన వ్యవసాయ ఉత్పాదనలో తెలుగు రాష్ట్రాలలో రైతులందరూ తమ ఉత్పాదక ఖర్చు కంటే తక్కువకు పంటలు అమ్మినట్లుగా తెలుస్తున్నది. దీనితో రైతులు తమ వ్యవసాయం కొనసాగించటం కష్టమవుతుంది. తమ ఉత్పాదనకంటే తక్కువ ధరకు వ్యవసాయ ఉత్పాదనలు అమ్ముతున్నారంటే రైతులు దేశానికి సబ్సిడి ఇచ్చి వ్యవసాయ ఉత్పాదనలు అందజేసినట్లే.

రైతులు దేశానికి సబ్సిడి ఇస్తూ వ్యవసాయ రంగంలో కొనసాగడం కుదరదు.ఈవిషయాలను ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల సమాఖ్య మరియు అఖిలభారత రైతు సంఘాల సమాఖ్య అనేక సందర్భాలలో పాలకుల దృష్టికి విధాన నిర్ణయాలు చేసే అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన ఆశించిన స్థాయిలో ప్రభుత్వం నుండి స్పందనలేదు.

ఈనేపథ్యంలో రైతులు తమతమ గ్రామాలలో తాము పండించిన పంటల ఉత్పాదనలు లెక్కించడంద్వారా తాము ప్రతి ఎకరాకు ఎంతనష్టపోతున్నామో తెలుసుకోవటానికి పంట ఉత్పాదన ఖర్చు పత్రాన్ని జతపరిచాము. గ్రామంలోని రైతులందరూ ఒకసమావేశం ఏర్పాటు చేసుకుని ఈపత్రాన్ని పూరించడంద్వారా రైతులు ఎంత నష్టపోతున్నారో, ఆగ్రామం దేశానికీ ఎంత సబ్సిడి ఇస్తున్నదో తెలుస్తుంది.ఈవిషయాలపై సభ్యసమాజానికి పత్రంలో వివరించిన రెండవపట్టికను తమతమ గ్రామాలలో ప్రముఖంగా కనిపించే గోడలపైన వ్రాయవలసినదిగా కోరుచున్నాము.

సభ్యసమాజమంతా ప్రభుత్వం రైతులకు చాల చేస్తోంది అనుకుంటున్ననేపథ్యంలో వారికి వాస్తవ విషయాలను వివరించడంలో వాల్ పెయింటింగ్ ఎంతో ఉపయోగపడుతుంది. దీనితో వారిమద్దతును కూడగట్టుకోవడంతోపాటు, రైతులు ఎంత నష్టపోతున్నారో తెలియడంవలన పాలకులపై ఒత్తిడి తెచ్చి సమగ్ర వ్యవసాయాభివృద్ధి విధానాలు రూపొందించడానికి అవకాశం కలుగుతుంది. కావున రైతుసోదరులందరూ 20 ఆగష్టు'2018లోపుగా తమగ్రామాలలో వాల్ పెయింటింగ్స్ చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు చేపట్టవలసినదిగా కోరుచున్నాము.

భవదీయులు,



శ్రీ. మాంగాటి గోపాల్ రెడ్డి,అధ్యక్షులు,
రైతుసంఘాల సమాఖ్య - ఆంధ్రప్రదేశ్
ffa.apindia@gmail.com

శ్రీ. బొజ్జా దశరథ రామిరెడ్డి,
సెక్రటరీ జెనరల్
అఖిలభారత రైతు సంఘాల సమాఖ్య - న్యూఢిల్లీ.
cifadelhi2006@gmail.com